
గుడిసింట్లో కిరసనాయిలు బుడ్డీ యెల్తుర్లో రాజమ్మ ఉడుకుడుకు సంగటి కెలికి ముద్దలు చేస్తూ ఉంది. సరోజ సంగటి ముద్దల్ని కంచాల్లో వేసి ఇంటి ముందుకు తెచ్చిపెడుతూ ఉంది.

"ఒరే పెద్దోడా, చిన్నోణ్ణి కూడా కాళ్లు చేతులు కడుక్కోని రమ్మనకా సంగటి సల్లారిపోతుంది."

నాగప్ప కంచం సర్దుకుంటూ చెప్పాడు.

"మీరు తింటూ ఉండండి నాయనా, నేనూ, ఈరిగాడు ఆ గొడ్లకు కొంచెం కనువేసి వస్తాం."



నరసింహులు వీధిలోకి అడుగుపెట్టాడు.

"చిన్నోడా... ఆ ఎనుము దూడ తాడు తెగిపోయింది. పాతతాడుంటే చూసి దాన్ని దానెమ్మకు దూరంగా కట్టేసిరా. లేకుంటే రేప్పొద్దున పాల్చుక్కలుండవు."

"పొద్దుగూకులూ ఊరికేనే పడుంటివే. నందకాడ్నే వొగతాడు చూసి కట్టేనుంటే కాదా?"

రాజమ్మ నాగవ్వ కంచంలో కూరపోస్తూ గొనిగింది.

"ఏందే నీ రామాయణం. యట్లా అవలింటికాడికి పోతా ఉండాడు అదాని చెప్పితి. ఉఢిగినేల ఎనుముల కిందికి పోయి మూతి పొండ్లు రాలగొట్టుకోమంటావా?"

"అడపోనీ, నువ్వు నంగటి తిన్నాయనా..."

"నువ్వే చెప్పరా పెద్దోడా... న్యాయం... నేనేమన్నా దండగ పిండాకూడు తింటా ఉండానా? అదేంటికి నన్నట్లా ఎగరేసి మాట్లాడేది."

"నరి... నరే... ముందరి పనిజూడు. 'ఏ మనిషో ఏమో... చీక్కంపలా పట్టుకుంటాడు. ఈళ్ల వంశమంతా ఇంతే. నేను కాబట్టి కాపరం జేస్తా ఉండాను" ఇంకా ఏమో అనబోయి మాట మింగేసింది రాజమ్మ.

"అసిసి ఇంగ ఆటికి సాలించే నీ బుడబుడక ఎబ్బుడూ ఉండేదేకదా ఇది! మీదేదో పెద్ద వంశమైనట్లు. 'మీ వంశానికి మజ్జిగ పోస్తే దూడ ఎగిరిపడి నచ్చిందంట.' "

మాటకు మాట పెరిగిపోతూ ఉంది.

నరోజ తలగోక్కుంటూ గుర్తుకు తెచ్చుకొంది.

"నాయనా... పైటాలకాడ నీకోసం మా గుండుమామ వొచ్చింది పోయ."

"యేమంట?"

"ఏమో, ఏమీ చెప్పలా... మీ నాయిన ఉండాడాని అడిగే. లేదు, యాడికో బొయ్యినాడు అని చెప్పితి... అయితే నేను ఒచ్చిన్నానని చెప్పు అని చెప్పి పాయ."

నరోజ గుర్తు తెచ్చుకోని... తెచ్చుకోని చెప్పింది.

"ఏమవనరం ఒచ్చింటాదబ్బా?"

నాగవ్వ ఎడం చెయ్యి నెత్తిమీదకు పొయ్యింది.

"ఏదోలే. అవనరం ఉంటే మళ్లా రాడా. నువ్వు నంగటి తినే వన్నేయి."

"ఒసేయ్... బాగయిపోయినే నీతో రొంపు."

"నాదంతా రొంపుగానే ఉంటుందిలే."

"నద్దే. ఆటికి సాలు. ఏందిరా పెద్దోడా, ఈదిలో అర్సినట్లుండాది."

"ఏందో నాయినా, మాదిగ గంగడు దండోరా కొట్టినట్లుండాది."

"తినేదొదిలిపెట్టి ముందదేందో తెల్సుకోనొచ్చి ఈయనికి చెప్పంఢ్రా. ఊర్లో ఎవురాడబోతే మనకేమని ఉంటాడే మోనూడు. 'యాడపొయ్యే రొంపూ. నా ఇంటికాడికొచ్చిపో' అంటాడు."

"అడదానివి నీకేం దెల్సు. నువ్వు నోరు మూనుకోనుండే."

"నేను నోరు మూనుకోని ఉండబట్టే ఈ నంసారం ఇట్లా తెల్లార్తా ఉండాది."

"ఇబ్బుడేమయిందే?"

"ఏం గావాల. పుట్టారు గాలం కష్టం జేస్తావున్నా ఈ నంగటి కెలికే బతుకూ. ఈ నంగటి తినే బతుకూ తప్పలా."

"ఒసేయ్! ఇదికూడా లేనోళ్లు ఈ లోకంలో చాలామంది ఉండారే. అంతమాత్రం తిండానికైనా ఉంది, నంతోషించు."

మాటకు మాట పెరుగుతూనే ఉంది.

నర్సింహులు గొడ్లుకు కనువేసి వచ్చి కాళ్లు చేతులు కడుక్కోని గిన్నిముందు కూనున్నాడు.

"నువ్వు కూడా గిన్ని కడుక్కోరా, నంగటేస్తాను."



"పొద్దస్తమానూ ఎందుకో దాహం వేస్తోందిరా" అన్నాడు కృష్ణ తన స్నేహితుడితో.
"ఏం? ఎండాకాలమనా?" అడిగాడా స్నేహితుడు.
అదేం కాదు.మా ఆవిడతో అరవలేక...

భాస్కర్ భరద్వాజ్, జి. వేమవరం

రాజమ్మ చెంబుతో నీళ్ళు దెచ్చి ఈరిగాని నత్తుడబ్బాలో పోసింది.

"ఒరే... అట్లా గోడకింద కూసోబాకు. తేళ్లు గీళ్లు ఉంటాయి." నాగవ్వ ఈరిగాన్ని హెచ్చరించాడు.

ఈరిగాడు నంగటి ముద్దలోని కడి ఇంచుకోని కూర్లో అద్దుకోని నోట్లో పెట్టుకోని ఒకేసారి గుటిక్కున మింగి లట్టేశాడు.

"ఏందిరా ఈరిగా, ఈదిలో దండోరా?"

"ఏందోబ్బా నంగటి తినేసి భజిని గుడికాడికి ఇంటికొకరు పోవాలంట."

"బాగా ఇలావిరిగా చెప్పరా, ఈయనికి."

"నువ్వుండే. నీ నద్దు బాగైపోయెనే. ఒరే చిన్నోడా, ఏందంటరా ఇసియం? నువ్వు చెప్పరా."

"అదే నాయనా, మొన్న శివరాత్రప్పుడు... మా గుండుమామ కూతురు నాగమ్మ ఉండ్లేదా. ఆ నాగమ్మ నంక బిడ్డనెత్తుకోని మొగుణ్ణి వొదిలేసి నక్కా చెప్పా పట్టకుండా ఒచ్చేసిందంట. 'ఆ బిడ్డని ఇచ్చిండేది నిమ్మనపల్లిలోనే గదా' అందుకని నిమ్మనపల్లి నుంచి ఆ బిడ్డ మొగుణ్ణి ఇలాక మనునులు ఒచ్చినారంట. ఇంటికో మనిషిని పిలిపించి భజిని గుడికాడ ఊరు మద్దిస్తం చేస్తారంట. అదిగూడ ఈదిలో వాళ్లు అనుకుంటా ఉంటే ఇంటి. ఆ గంగడేమన్నా వినిపిచ్చేట్లు చెప్తాడా పాడా."

"చెప్పు నాయినా చెప్పు. పూన గుచ్చినట్లు చెప్పు. ఇబ్బుడు ఈయన అడికి పోకపోతే మద్దిస్తం తెగదు. ఎవుడేడబోతే మనకేమనని ఉండడు. ఇట్లాచేసి కదా ఊర్లో అందరికీ ఇరోదమైపోయిండేది. నలుగురు చేర్నికాడ ఒకమాట మాట్లాడినా తప్పే. ఒకమాట మాట్లాడకపోయినా తప్పే."

"ఒసేయ్. ఆటికి నోరు మూనుకుని ఉంటావా, ఉండవా!"

"మూనుకోక ఏం జేస్తాము. మూనుకుంటాము. ఓ. బిడ్డా, అట్లా నిల్సుకోకుంటే ఆ ఎంగిలిబోకులు పెళ్లోగొట్టి కూసోని నువ్వంత గతక్కూడదా..."

రాజమ్మ మొగుడిమీది కోపాన్ని కూతురుమీద చూపించింది.

నాగవ్వ నంగటి తిని చెయ్యి గిన్నెలోనే కడుక్కోని చేతికుండే తేమను పంచికొంగుకు తుడునుకుంటూ పైకిలేచి, పక్కజోగిలో చెయ్యిపెట్టి బీడీముక్క నెత్తుకొని నోట్లో పెట్టుకోని-

"ఏమే, ఆ అగ్గిపెట్టి ఇట్లా ఇయ్యే." అని అడిగి తీనుకుని బీడీ ముట్టించుకుని గుప్పుగుప్పుమని బీడీ పొగ పీలుస్తూ ఈదిలోకి సాగబారాడు.

"ఇదిమాత్రం నువ్వు మానద్దు. రెయ్యంతా అదే పనిగా కూర్చోని దగ్గతా ఉంటావు. మళ్లా బీడిమింద బీడీ ముట్టిస్తా ఉంటావు."

రాజమ్మ మాటలు నాగవ్వ చెవుల్లో వేనుకోలేదు.

★ ★ ★

నడీదిలోని భజిని గుడిలో పెట్రమాక్సు లైటు యెలుగుతోంది. వూర్లో యెప్పుడూ అంత యెల్తురు చూడని పిల్లలు పెట్రమాక్స్‌లైటు కాంతిని ఇచిత్రంగా చూస్తూ ఉండారు.

"వందండ్రా ఈడేమన్నా కోతులాడతా ఉండ్రాయా...పోండిరా...పోండి... వుంపడానికి పుట్టిన నాయాలి బిడ్డలు యెట్లో వుర్దయినారో చూడూ...."

పాలేటవ్వ ఎవురితోనో అన్నట్లు అంటున్నాడు.

"ఏంది .....పాలేటన్నా ఏంది ఇనయం..."

"ఏమిలా నాగప్పా...అదే మా ఇంట్లోది ఉండాదే....దానెక్క కొడుకు ఉండ్లాదా.. వాడే నుబ్బుడు...అదేం నీకు తెల్దా నిమ్మన పల్లోడు....మనూర్లో పెండ్లి జేనుకోడ్లేదా...వాడు... వాడి మద్దిస్తమే. ఆనా కొడుకేం మంచోడు కాదు. మనోడని మనం దాచిపెట్టు కోనక్కర్లే. మొగోడు మంచిగా ఉంటే ఆడదేంటికి వొదిలేసి వొచ్చేస్తుంది."

"అంతేకదా మడి..."

"నువ్వు అట్లా కూసోన్నా..."

ఊ... నరేబ్బా...ఉండు నాయాల్ది బీడి ఆరిపోయ ముట్టించుకోని వొచ్చి కూచుంటా...."

. . . . . . . . . . .

"ఒరే తలారోడా...ఎంచేపిటికిరా నువ్వొచ్చేది. చల్లాగూడా కప్పినావు కదరా...పోరా నాయాలా పొయ్యి...అ బోడెబ్బోలింట్లో నేను చెప్పినాని చెప్పి ఒక చిరుసావ ఇప్పించుకోని రాబో..."

"నేను పోనబ్బా...మొన్నొగసారి పొయ్యి అడిగితే వూర్లో యాడబడిన మద్దిస్తాలకూ మా సావలే ఎత్తకపోవల్నా...ఎత్తపొయ్యేప్పుడు ఉన్నంత అక్కర తిరిగి తెచ్చిచ్చేటప్పుడుండదు అని బోడెబ్బ పెండ్లాం మూతి మూరడు తిప్పింది."

"నర్లే నేనే పోతా..నువ్వు బొయ్యి దేవలమయగార్ని", ఎగవీది మల్లప్పని...దిగవింటి తూరాపాయన్ని...గుంతింటి చినముంచామిని....ఈరు మామని పిల్చిరాబో....పరిగెత్తు....ఇక్కడున్నట్లుండాలి..."

తలారోడు...ఊ అనలేక....అ....అన్లేక తలొంచుకొని పరుగెత్తినంత వేగంగా నడుచుకుంటూ పోయ్యాడు.

"రా నాగవ్వన్నా...రా...మనం కూనుందాం రా....."

"రా నీబ్బా వాళ్ళూరానీ..."

"వస్తారు రాన్నా..."

". . . . . . . . . ."

పెద్ద మనుమలు ఒక్కొకరే భజిని గుడిలోకి అడుగుపెట్టారు. వూళ్లోని అమ్మలక్కలు 'పెద్దమనుమలు ఏం మాట్లాడతారో విందామని' భజిని గుడి ముందున్న వారపాకుల్లో నూర్లు, కూసాలు పట్టుకోని నిలబడ్డారు. మునలోళ్లు ఒకరిద్దరు అటూ ఇటూ తారుస్తు తిరుగుతున్నారు.

"కూసోండబ్బా... అట్లా...సావమీద కూసోండి. తూరుపాయనా నువ్వు కొంచెం జరుక్కో...అయివోరు నరిగ్గా కూసోనీ...మీరు కూడా కూసోండబ్బా...అంతా మనోళ్ళలే ఎవురూ కొత్తోళ్లు లేరు. రా....నిమ్మనపల్లాయినా...వొచ్చి కూసోండి."

"మీరు కూసోండబ్బా....ఇట్లా వారగా కూనుంటాం."

అదేంది...మీ మద్దిస్తం...మీరట్లా వారగా బొయ్యి

